

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


ఆదివారం 12 జనవరి 2025


# ప్రభుత్వ పథకాల అమలుకు జనవరి 26 టార్గెట్ ఫిక్స్ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- అట్టడుగు వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం






మిగతా 4లో


## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి , మెదక్ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి




మిగతా 4లో


## గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

✦ లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి : అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం






మిగతా 4లో


## నిషేధిత ఆల్ప్రాజోలం డ్రగ్ తయారీ ముఠా గుట్టు రట్టు చేసిన సంగారెడ్డి పోలీసులు

- సుమారు రూ 60 కోట్ల విలువ గల ఆల్ప్రాజోలం, ఆల్ప్రాజోలేతర ఆస్తులు గుర్తింపు





మిగతా 5లో


## తూప్రాన్ డిఎస్పి కార్యాలయంలో 10వ మందికి సెల్ ఫోన్లు అందజేత

: తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి







మిగతా 8లో

## చేర్యాలలో కోర్టు ప్రారంభం



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ప్రారంభించారు.అంతకు ముందు కోర్టు ఆవరణలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం హెల్పింగ్ హాండ్స్ సంస్థ సహకారంతో పలువురు దివ్యాంగులకు వీల్ చైర్స్,స్టాండ్స్ అందజేశారు.ఈ సంధర్బంగా హైకోర్టు జడ్జి విజయ్ సేన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రజలు డబ్బు వెంట పరుగులు పెడుతూ కేవలం ఆస్తులు, అంతస్తులు సంపాదించేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువు, సంస్కారం ఇస్తే అంతకు మించిన ఆస్తులు,అంతస్తులు అక్కర్లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.కోర్టులో కేసులు వాదించడంలో సీనియర్ లాయర్లు జూనియర్ లాయర్లకు ఎక్కువ అవకాశం ఇస్తే వారికి అనుభవం పెరుగుతుందని,జూనియర్ లాయర్లు సైతం అంతే కష్టపడి కేసులను పరిష్కరిస్తేనే వారి ప్రాధాన్యత పెరుగుతుందని సూచించారు.ప్రతీ రంగంలో సీనియర్లకే ప్రాధాన్యత ఇస్తుండటంతో రిటైర్మెంట్ ఐపోయాక కూడా సీనియర్లే కనపడుతున్నారని,జూనియర్లకు అనుభవం ఉన్న తగిన ప్రాధాన్యత దక్కడం లేదని అన్నారు.చేర్యాల కోర్టును ప్రారంభించడం చాల సంతోషంగా ఉందని,పండుగ వాతావరణం కనపడుతుందని, చేర్యాలలో కోర్టు ఏర్పాటుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.కోర్టు ప్రారంభోత్సవంలో జిల్లా జడ్జీ సాయి రమాదేవి,ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి,జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి , న్యాయవాదులు,పలువురు ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన నియోజకవర్గం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : సూర్య క్యాలెండర్ ను శనివారం నాడు నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం అట్నూర మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్ మణిదీప్ మైనార్టీ సెల్ అధ్యక్షులు హత్నూర మాజీ సర్పంచ్ వీరస్వామి గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిరుత సంచారం పై - జాగ్రత్తగా ఉండండి : ఎఫ్ఆర్ఓ వికాస్



రేగోడు మేజర్ న్యూస్: వ్యవసాయ క్షేత్రాల్లో చిరుత సంచరిస్తుందని సమాచారంతో రేగోడు మండలంలోని తిమ్మాపూర్ వ్యవసాయ క్షేత్రాల్లో శనివారం సెక్షన్ ఆఫీసర్ రమేష్, బీట్ ఆఫీసర్ మనస్విని, వాచర్స్ లక్ష్మణ్, జనార్ధన్ లు పరిశీలించినట్లు ఎఫ్ఆర్ఓ వికాస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ వ్యవసాయ క్షేత్రాల ప్రాంతంలో వాగు వద్ద చిరుత నీళ్లు తాగి వెళ్లినట్లు సుమారు కిలోమీటర్ దూరం నుండి ఒక వ్యవసాయదారుడు చూసి గ్రామస్తులకు సమాచారం ఇవ్వడం జరిగిందిని గ్రామస్తుల సమాచారంతో ఆ అడవి ప్రాంతంలో మా అధికారులు పరిశీలించి వ్యవసాయ క్షేత్రాల వద్ద గ్రామంలో సాయంత్రం ఆరు దాటక ముందే వ్యవసాయ క్షేత్రాల నుండి వ్యవసాయదారులు ఇంటికి చేరుకోవాలని ఫారెస్ట్ అధికారులు తగు సూచనలు చేసి జాగ్రత్తలు చెప్పినట్లు ఎఫ్ఆర్ఓ పేర్కొన్నారు.

## వర్గీకరణకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సంపూర్ణ మద్దతు ఉంటుంది

**- వర్గీకరణ అమలు ఆయె వరకు అయన వెంటే అన్న పలు జర్నలిస్ట్ సంఘాల నాయకులు**

**- వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి మందకృష్ణ కు డప్పులు అందజేసిన టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు**

**-జర్నలిస్టు సంఘాలను అభినందించిన మందకృష్ణ మాదిగ**



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ వేల గొంతులు లక్ష డప్పులు ఫిబ్రవరి 7 న జరిగే కార్యక్రమానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సంపూర్ణ మద్దతు తెలుపుతూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరు అయ్యారు. ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నుంచి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మందకృష్ణ మాదిగకు డప్పులు బహూకరించారు. అనంతరం టీజేయూ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి జరిగే పోరాటంలో అప్పటి నుండి ఇప్పటి వరకు మందకృష్ణ చేసే పోరాటానికి వెంబడే తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఉందని కప్పర ప్రసాద్ రావు అన్నారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టులో ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ చేసే పోరాటానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ వెంబడి ఉంటూ ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం కోసం మేము సైతం కార్యక్రమంలో పాల్గొంటామని సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఐ.ఎఫ్ డబ్ల్యూ.జె. జాతీయ ఉపాధ్యక్షులు పెద్దాపురం నరసింహ, మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ అధ్యక్షులు మాతంగి దాస్, ఎం జె ఎఫ్ జాతీయ ఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ , ఎండబ్ల్యూ జె రాష్ట్ర అధ్యక్షులు సుంచు అశోక్, మాదిగ జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, టీజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే బాబురావు, కార్యదర్శి కనకా రెడ్డి, జి దశరథ్, ఎం డి ఇస్మాయిల్ సీనియర్ జర్నలిస్ట్, టి ఎన్ ఎన్ ఛానల్ నేత పృథ్వి రాజు, చిన్న మధ్య పత్రిక ల సంగం రాష్ట్ర అధ్యక్షులు యాకుబ్ పాషా, ప్రధాన కార్యదర్శి చాటింపు అశోక్, జి హెచ్ ఎం సి ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, ఎం జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏరోళ్ల బాబు, ఎం జె ఎఫ్ ఉమ్మడి నిజామాబాద్ ఇంచార్జ్ %d% టి జె యు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేవరంపల్లి అశోక్, ఎం జె ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ దప్పు రామస్వామి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి,టి జె యు రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు రామయ్య, ఎం జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఇందూరి కృష్ణ, టి జె యు సంగారెడ్డి జిల్లా మహిళా కన్వీనర్ సునీత, టి జె యు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ గౌడ్, ఎం జె ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ వీరన్న, కో కన్వీనర్ లు సతీష్, సాయిలు, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ చారి, మరియు పలు సంఘాల జర్నలిస్ట్ లు శరత్ కుమార్, సాగర్, సత్యం, బాలచంద్రం, నాగరాజు, శ్రీను,శేఖర్, మహేష్, ఎల్లం రాజు, రమేష్, బాబు, వెంకటేష్, భాస్కర్, వినోద్ కుమార్,ఎం డి జావీద్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సాయి హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

### వివిధ వేషధారణలతో అలరించిన విద్యార్థులు





అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ని సాయి హైస్కూల్లో- సంక్రాంతి సంబరాలు కన్నుల -పండుగ ఏర్పాటు చేశారు. ఉదయం నుండి విద్యార్థులు రకరకాల ముగ్గులు, వేసి గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు రకరకాల దుస్తులు ధరించి సంక్రాంతి ఉత్సవాలకు తగిన అందమైన అలంకరణలు రంగోలి బొమ్మలతో విద్యార్థులు ప్రదర్శించారు. సాయి స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ బాబు మాట్లాడుతూ... సంక్రాంతి సంబరాలు ప్రతి ఏటా స్కూల్లో బ్రహ్మాండంగా నిర్వహిస్తాం ఉదయం నుండి రకరకాల రంగోలి కార్యక్రమాలు నిర్వహించాం, మరియు విద్యార్థులు చక్కటి డ్యాన్స్ ప్రదర్శనతో వారి తల్లిదండ్రులను- గురువులను ఆనందపడేలా- అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నర్సారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



కొండపాక, మేజర్ న్యూస్ : దుద్దెడ చారిత్రక శివాలయం ఆరోగ్య ప్రదాత శంభు దేవుని వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తూంకుంట నర్సారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారము ఆయనను కలిసిన ట్రస్టు సభ్యులు ఉత్సవాలకు హాజరు కావలసిందిగా కోరారు. శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర సేవాసమితి ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సారెడ్డిని శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను ముట్టజెప్పారు. ఆయన వెంట ఉన్న గజ్వేల్ ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో విరుపాక శ్రీనివాస్ రెడ్డి, రెడ్డమైన రవీందర్, కాసం నవీన్, కందూరి ఐలయ్య ,మిట్టపల్లి ఋషి, ట్రస్టు సభ్యులు మంచాల కృష్ణమూర్తి, వెంకటేశం, వడ్లకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి లో వాలీబాల్ టోర్నమెంట్

రేగోడు మేజర్ న్యూస్: మాజీ సర్పంచ్ కీర్తి శేషులు బగిలి హనుమప్ప స్మారకార్థం ఈనెల13తేదీ నుండి14 తేదీ వరకు రేగోడు మండలంలోని టి. లింగంపల్లి లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన కుమారులు బగిలి శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆసక్తిగల క్రీడాకారులు ఈరోజు12వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ఎంట్రీ ఫీజు 1000 రూపాయలు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. మొదటి బహుమతి రూ:20వెయ్యిల111 రూపాయలని, రెండవ బహుమతి రూ:10వెయ్యిల111 లు అని ఆసక్తిగల క్రీడాకారులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్,8008095889,9908182714,9949831671,6300617497 లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

# ఘనంగా పద్మశాలి సేవా సమాజం క్యాలండర్ ఆవిష్కరణ

*- పాల్గొన్న సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్*



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఘనంగా పద్మశాలి సేవా సమాజం క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక చేనేత సహకార సంఘ భవనంలో ఈరోజు శనివారం నాడు పద్మశాలి సేవా సమాజం సదాశివపేట నూతన సంవత్సర క్యాలెండర్ను సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్, మాజీ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పద్మ దుర్గయ్య, రాష్ట్ర పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సీతా వైద్యం కిషోర్ జిల్లా అధ్యక్షులు కొప్పెర వెంకట హరిహర కిషన్,పుండరీకం, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింతా ఆనంద్, పట్టణ పద్మశాలి సేవా సమాజం అధ్యక్షులు మేకల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి ఎంఎం మల్లేశం, కోశాధికారి చింతా చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటా రవీందర్, ఉపాధ్యక్షులు చిలువరి వెంకటేశం, కులదైవాల అధ్యక్షులు గుజ్జరి ఆంజనేయులు, అటగట్ల మనోహర్, చిల్వరి రవికుమార్, మధునాల నరసింహులు, గౌరవాధ్యక్షులు అంబటి విశ్వనాథం, అంబయ్య,కోట రుక్మయ్య, యువ నాయకుడు ఫణి కృష్ణ, కొంగరి ప్రభు, నర్సింలు, పుట్టపర్తిని బాలకృష్ణ, ఆటిపాముల కృష్ణ, చిలుకపల్లి రాములు, కలివేముల సుభాష్, చింత ఆదర్శ్, వెంకటాపురం జీవన్, కృష్ణ, రుమాండ్ల రాజు, వల్ల కాటి సురేష్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా సైక్లిస్టులు







సిద్దిపేట:మేజర్ న్యూస్: జారండ్ రాష్ట్రంలోని రాంచీ, బీహార్ లోనీ పాట్నాలో ఈనెల 14 నుండి 21వరకు వేర్వేరుగా జరిగే పాఠశాలల క్రీడా సమాఖ్య జాతీయ స్థాయి రోడ్ ట్రాక్ సైక్లింగ్ పోటీలకు సిద్దిపేట జిల్లాకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాలల క్రీడా సమైక్య కార్యదర్శి సౌందర్య ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన వారిలో అండర్ 17 బాలుర విభాగంలో నీలి జస్వంత్,బల్లు నిఖిల్,బి.ప్రసాద్,అండర్ 17 బాలికల విభాగంలో రిజ్వాన,నవ్య శ్రీలున్నారు.వీరు ఈనెల 3 నుండి 8వరకు హైదరాబాదులోని వేర్వేరు ప్రాంతాలు ఉస్మానియా యూనివర్సిటీలోని వెల్లోడ్రంలోని ట్రాక్ సైకిలింగ్,మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరిలోని కీసరలో జరిగిన రోడ్ రేస్ సైకిలింగ్ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ సైక్లింగ్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను పాఠశాలల క్రీడా సమాఖ్య ప్రెసిడెంట్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు జంగపల్లి వెంకట నర్సయ్య,కాటం.శ్రీనివాస్,బి.రమ, ఓం ప్రకాష్ రెడ్డి,పత్తి రవి,సంజీవ్ తదితరులు అభినందించారు.

# భవిత జూనియర్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులు వేసిన ముగ్గులు నేలమ్మను పలకరించాయి, చుక్కలతో వేసిన రంగవల్లులు మధ్య గొబ్బెమ్మలు చెరుకు గడులు భోగి మంటలు సంక్రాంతి శోభను ముందే తెచ్చాయి. విద్యార్థులు వేసిన ముగ్గులకు ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి అందించడం జరిగింది. ప్రథమ బహుమతిగా శివాని, ద్వితీయ బహుమతి వైష్ణవి, తృతీయ బహుమతి హర్షిత వాగ్దేవి ఎంపికయ్యారు. అలాగే విద్యార్థులు గాలిపటాలను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు, డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మల్లేశం, నిలోఫత్ రెడ్డి, సుజాత, సంతోషి, మంజుల, లలిత, కే విజయలక్ష్మి, ఎస్ విజయలక్ష్మి,పావని, నికిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామంలో కీ.శే.పబ్బతి నరసింహారెడ్డి వారి కుమారుడైనటువంటి పిఎసిఎస్ సదాశివపేట చైర్మన్ రత్నాకర్ రెడ్డి వారి కుటుంబసభ్యులు నిర్వహిస్తున్న స్మారక క్రికెట్ టోర్నమెంట్ వెల్టూర్ ప్రేమియర్ లీగ్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్. ఈ కార్యక్రమంలో పబ్బతి రత్నాకర్ రెడ్డి, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, తొంట యాదమ్మ- కిష్టయ్య, సలావుద్దీన్, చోటు, గడ్డమీది సత్యనారాయణ, తొంత రాజు, పాండు, శ్రీను, యాదయ్య, సురేశ్, వేణు, శ్రీకాంత్ పాటిల్, శ్రీకాంత్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు మరియు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయానికి ఆర్థిక సాయం



కౌడిపల్లి మేజర్ న్యూస్: చిలప్ చెడ్ మండలం గౌతపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి హనుమాన్ ఆలయానికి కౌడిపల్లి గ్రామానికి చెందిన పోల జనార్ధన్, కుటుంబ సభ్యులు ఆర్థిక సాయంను అందజేశారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయానికి ఆర్థిక సాయం అందజేసిన పోల జనార్ధన్ కుటుంబ సభ్యులకు గౌతాపూర్ గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొలం నవీన్, గౌతపూర్ మాజీ సర్పంచ్ స్వరూప విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మహిళ మృతి



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండలం దోమడుగు పారిశ్రామిక వాడలోని ప్రగతి పాలిమర్స్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు ఓ మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... పరిశ్రమలో రోజువారి కూలీగా పని చేస్తుంది. ఈ క్రమంలో భారీ లోడుతో వాహనాన్ని వెనకకు తీస్తుండగా ప్రమాదవశాత్తు వెనక ఉన్న మహిళను గమనించక పోవడంతో వాహనం వెళ్ళింది. దీంతో మహిళ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

# శిశు మందిర్ లో అలరించిన ముగ్గుల పోటీలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరిని ఎంతగానో అలరించాయి.. శిశు మందిర్ విద్యార్థులు వివిధ రంగులతో రంగవల్లులను అందంగా అలంకరించారు.. గెలుపొందిన విద్యార్థులకు పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. పాఠశాల అధ్యక్షులు దాదిగారి గంగాధర్.. జంగం రాఘవులు. తదితరుల చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రబంధ కార్యని సభ్యులు క్రాంతి లాల్ పున్నయ్య.. ప్రధానాచార్యులు వీరప్ప జైహింద్ రెడ్డి.. సీతారామారావు సతీష్ గౌడ్ . విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామయ్య వార్షికోత్సవ ర్యాలీలో

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:అయోధ్యలో రామ మందిరంలో బాల రాముడిని ప్రతిష్టించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవ వేడుకల'ను బొల్లారం మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ ఆలయం నుంచి గాంధీ నగర్ రామ మందిరం వరకు పెద్ద ఎత్తున హిందూ ధర్మ ప్రచార సమితి సభ్యులు, యువకులు కాషాయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ర్యాలీలో జై శ్రీరామ్ నినాదాలతో వీధులన్నీ దద్దరిల్లాయి. ర్యాలీ అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట జరిగి తొలి వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న శుభ సందర్భంగా మున్సిపల్ ప్రజలకు, హిందువులకు శుభాకాంక్షలు తెలిపారు.రామ నామంతో సమస్త ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, దిననాథ్, రాజారామ్, శ్రీమన్నారాయణ, నరేందర్, రవితేజ, రోహిత్, మా అంభి మహిళా సేవా సమితి సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, యువకులు, ధర్మ ప్రచార సమితి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

## ✦ లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి : అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం



సంగారెడ్డి , మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ శనివారం ఐసీసీ మినీ సమావేశమందిరం లో సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేశారు.రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ .12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి(ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయి సందర్శన జరిపి భూమి వ్యవసాయానికి యోగ్యమైనదా? కాదా? అన్నది నిర్ధారించాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, అలాగే గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రెవెన్యూ అధికారులతో కమిటీలను నియమించుకుని విలేజ్ మ్యాప్, గూగుల్ మ్యాప్ ఆధారంగా వ్యవసాయ యోగ్యమైన భూములను నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 20వ తేదీ లోపు క్షేత్రస్థాయి సందర్శన ప్రక్రియను పూర్తి చేయాలని గడువు విధించారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభ ఆమోదం పొందిన మీదట సంబంధిత పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలన్నారు.

సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల గుర్తింపులో ఎంపీడీవోలు, ఏపీవోలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేసే విషయంలోనూ క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఎక్కడ కూడా డూప్లికేట్, డబుల్ రేషన్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా



వ్యవహరించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు సర్వే వేగవంతం చేయాలన్నారు. అసంపూర్తిగా మిగిలి ఉన్న, టు బిహెచ్కె పనులు త్వరితగతిన పూర్తిచేసే విధంగా కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తి చేయించాలన్నారు .ప్రతి గ్రామపంచాయతీలో లబ్ధిదారు వివరాలు ఫ్లెక్సీ ఏర్పాటు చేస ప్రదర్శించాలన్నారు.నిజమైన లబ్ధిదారులు ఎంపికలు పారదర్శకత పాటించాలన్నారు.గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. విమర్శలకు ఆస్కారం లేకుండా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను, గ్రామ సభలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి సందర్భంగా సేకరించిన వివరాలను, గ్రామ సభలో చేసిన తీర్మానాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. గ్రామసభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే సంబంధిత గ్రామాలు, వార్డుల ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియజేయాలని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు తావు లేకుండా గ్రామసభలు సాఫీగా జరిగేలా. చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ ఆర్డీవోలు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు జనవరి 26 టార్గెట్ ఫిక్స్ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## - అట్టడుగు వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్ల పథకం ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా జిల్లాలో అమలు చేసే విధివిధానాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే జిల్లాలో 96% కంప్లీట్ చేయడం జరిగిందని అర్హత గల నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం పగడ్బందీగా అమలు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు , రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు.ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు.16వ నుండి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు.21వ నుంచి 24వ



తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి,తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్ను బాధ్యత వహించేలానియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జయచంద్ర రెడ్డి ,రమాదేవి, మైపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ యాదయ్య, డిఎస్ఓ సురేష్, అగ్రికల్చర్ అధికారి వినయ్ ,హౌసింగ్ పిడి మాణిక్యం హౌసింగ్ డి ఈ లు, ఈ ఈ లు , ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏవోలు తదితరులు పాల్గొన్నారు .

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు
## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
## మెదక్ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి





కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రం మాజీ వార్డ్ సభ్యురాలు ఓబలాషి లక్ష్మి కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతు గత బుధవారం చనిపోవడం తో వారి కుటుంబ సభ్యులను శనివారం నాడు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి వేరు వేరుగా వచ్చి పరామర్శించారు. ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యుల తో అన్నారు. ప్రముఖులతో మాజీ సి డి సి చైర్మన్ దుర్గా రెడ్డి, నాగ్సన్ పల్లి మాజీ సర్పంచ్ ఎల్లం, మాజీ ఉప సర్పంచ్ నరహరి యువనేత పోల నవీన్ నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నైముద్దీన్ నాయకులు సత్యం గౌడ్, కిషోర్ గౌడ్, రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



కొండపాక మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికుల పట్ల అందించి సమస్యలు పరిష్కరిస్తానన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి రోజు నిద్ర లేచింది మొదలుకొని కుటుంబాలను వదిలి పరిసరాల పరిశుభ్రతనే ధ్యేయంగా గ్రామపంచాయతీ ఉద్యోగులు పనులు కొనసాగిస్తారని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ర్యాగళ్ల లక్ష్మణ్, సహాయ కార్యదర్శి మ్యాకల శ్రీహరి యాదవ్ , లు అన్నారు ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ సమస్యను పరిష్కరించలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మాపట్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ప్రతినెలా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లిస్తా మనడంతో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఉద్యోగులతో కలిసి సంబరాలు జరుపుకున్నారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కల చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగులను సంవత్సరాల తరబడి ఎవరు పట్టించుకోలేని వాపోయారుప్రతి నెల నెల నేరుగా వేతనాలు అందిస్తామణీ కాంగ్రెస్ ప్రభుత్వం అనడంతో తమ కుటుంబాలకు భరోస నింపాడని వారి ప్రభుత్వం పట్ల కృతనిత్యంతో ఉంటామని వారు పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల వేతనాలు అందించి గ్రామపంచాయతీ ఉద్యోగులకు అండగా నిలవాలని గ్రామపంచాయతీ ఉద్యోగులు ఎల్లవేళలా ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నిషేధిత ఆల్ప్రాజోలం డ్రగ్ తయారీ ముఠా గుట్టు రట్టు చేసిన సంగారెడ్డి పోలీసులు

## - సుమారు రూ 60 కోట్ల విలువ గల ఆల్ప్రాజోలం, ఆల్ప్రాజోలేతర ఆస్తులు గుర్తింపు




సంగారెడ్డి మేజర్ న్యూస్ : నిషేదిత ఆల్ప్రాజోలం డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠాను సంగారెడ్డి జిల్లా సీసీఎస్ పోలీసులు గుట్టు రట్టు చేశారు. కల్తీ కల్లు తయారిలో ఉపయోగించే ఆల్ప్రాజోలం తయారు చేసేందుకు మూత పడిన పరిశ్రమను కొనుగోలు చేసి యంత్రాలు, రియాక్టర్లు ఉపయోగించి తయారు చేస్తున్నారు. రెండు వారాల క్రితం 350 గ్రాముల ఆల్ప్రాజోలం పట్టుబడిన సంఘటనలో పోలీసులు దర్యాప్తు చేయగా విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్ జిల్లాకు చెందిన సుధీర్ గౌడ్ కల్తీ కల్లు తయారు చేసేందుకు వినియోగించే ఆల్ప్రాజోలం గ్రాములు, కేజీలలో విక్రయిచేవాడన్నారు. డబ్బు సంపాదన మీద దురాశతో 2014 నుంచి సుధీర్ గౌడ్ అతని భార్య శ్రీవాణి, అతని తమ్ముడు ప్రభు గౌడ్ లు కమిషన్ కు కల్లులో కలిపే నిషేదిత ఆల్ప్రాజోలం మత్తు మందును అమ్మే అనుభవంతో 2017 లో కానుకుంటకు చెందిన విశాల్ గౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతని నుండి ఆల్ప్రాజోలం తీసుకొని అమ్మేవారన్నారు. 2020 లో గుమ్మడిదలకు చెందిన సాయిగౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతని నుండి ఆల్ప్రాజోలం కొని అమ్మేవాళ్లని, ఆ తరువాత విశాల్ గౌడ్ మ-ుత్తంగికి చెందిన బీశ్వేశ్వర్ సింగ్ ను పరిచయం చేయగా, అప్పటి నుండి వీరందరూ కలిసి ఈ నిషేదిత ఆల్ప్రాజోలం వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ఆ కమిషన్ ద్వారా వచ్చే డబ్బులు సరిపోక, ఆ వ్యాపారంలో అధిక లాభాలను చూసి, సొంతంగా వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బీశ్వేశ్వర్ సింగ్ కు ఆల్ప్రాజోలంను తయారు చేసే పద్దతి తెలుసని సొంతంగా ఆల్ప్రాజోలంను తయారు చేసి అధిక డబ్బులు సంపాదించవచ్చునని, 2023 హైదరాబాద్ శివారులోని, అబ్దుల్లాపూర్మెట్ మండలం బాచారం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 39 గల దానిలో లక్ష్మణ్ గౌడ్, సాయి ప్రియ కెమికల్స్ కంపెనీని కొనాలని నిర్ణయించుకున్నారన్నారు. ముత్తంగికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన రాజేశ్వర్ శర్మను బీశ్వేశ్వర్ సింగ్ పరిచయం చేయగా ముగ్గురు కలిసి 2023 మే నెలలో లక్ష్మణ్ గౌడ్ కంపనీని కొనుగోలు చేసి, ఆ కంపెనీలో నిషేదిత అల్ప్రాజోలంను తయారు చేసే మిషనరీని ఏర్పాటు చేసుకొని, సుధీర్ డ్రైవరు బోడ శశికుమార్ సహాయంతో ఆల్ప్రాజోలం తయారికి కావాల్సిన ముడిపదార్ధాలను కొనుగోలు చేసి, ఒక బ్యాచ్ -50 కిలోల చొప్పున, నెలకు 1-2 బ్యాచ్ ల అల్రాజోలంను తయారు చేసి కేజీ 4 లక్షల చొప్పున హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలలో అమ్మి అధిక డబ్బును సంపాదించేవారని వివరించారు. హైదరాబాద్ నేరడ్ మెట్ లోని సాయి ప్రియ కెమికల్స్ ఫ్యాక్టరీలో తయారు చేసిన ఆల్ప్రాజోలం ద్వారా నిందితులు రూ. 60 కోట్ల ఆస్తులు కూడ బెట్టినట్లు ఎస్పీ రూపేష్ తెలిపారు. ప్రధాన నిందితుడు సుధీర్ గౌడ్ తన పేరుపై 10 ప్లాట్లు, విల్లాలు, రూ. 10 కోట్ల విలువ గల ఇతర ప్రాపర్టీ, సుధీర్ గౌడ్ భార్య శ్రీవాణి పేరుపై ప్లాట్లు, బిశ్వేశ్వర్ సింగ్ పేరుపై రూ. 13 కోట్లు విలువగల ఆస్తులు, రాజేశ్వర్ శర్మ పేరుపై రూ. 2 కోట్ల విలువగల ఆస్తులు ఈ వ్యాపారం ద్వారా సంపాందించినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ కేసులు మొత్తం 17 మంది భాగస్వామ్యం ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, ఏ1గా గిర్మగౌని సుధీర్ గౌడ్, ఏ2 బిశ్వేశ్వర్ సింగ్, ఏ3 రాజేశ్వర శర్మ జ్యోషి, ఏ4గా గిర్మగౌని శ్రీవాణి, ఏ5గా బోడ శివకుమార్ లుగా కేసు నమోదు చేశామన్నారు. వీరి నుంచి 740 గ్రాముల నిషేధిత ఆల్ప్రాజోలం, 3 కార్లు, 6 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారన్నారు. అదే విధంగా వీరి వద్ద సుమారు రూ. 60 కోట్ల విలువ గల ఆస్తులు గుర్తించారు. అదే విధంగా ఏ6 గిర్మగౌని ప్రభు గౌడ్ నివాసం పిట్లం బేస్, మెదక్ పట్టణం, ఏ7 వట్పల్లి సంగమేశ్వర్ గౌడ్ నివాసం మెదక్, ఏ8 విశాల్ గౌడ్ నివాసం కనుకుంట గ్రామం, ఏ9 సాయి గౌడ్ నివాసం గుమ్మడిదల, ఏ10 అమీర్ నివాసం మెదక్, ఏ11 శ్రీకాంత్ నివాసం మేడ్చల్, ఏ12 మంగ శ్రీనివాస్ గౌడ్ నివాసం మెదక్, ఏ13 తొగిట రాజ శేఖర్ నివాసం మెదక్, ఏ14 సుధాకర్ నివాసం కూచన్పల్లికి చెందిన వారు. కాగా ఏ6- ఏ14 పరారీలో ఉన్నారని ఎస్పీ తెలిపారు. ఏ15 కలాలి అశోక్ గౌడ్ పుల్కల్ మండలం ముదిమాణిక్యం గ్రామం, ఏ16 లింగన్నగారి నారాయణ మూర్తి గౌడ్ ఆంధోల్ మండలం తాలెల్మా గ్రామం, ఏ17 డాలరి సాయిలు అల్లాదుర్గం మండలం, గదిపెద్దాపురం గ్రామం మెదక్ జిల్లా వాసి అని తెలిపారు. మొత్తం ఏడు మందిని అరెస్టు చేశామని, మరో తొమ్మిది మంది పరారీలో ఉన్నారని వారిని త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. జిల్లాను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చడమే లక్ష్యమని సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఆల్ప్రాజోలం కలిపిన కల్లు స్లో పాయిజన్ వంటిదని, అనేక మంది యువకులు, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి మాదకద్రవ్యాలకు అలవాటు పడి, వివిధ రకాల నేరాలు చేయడం, ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం జరుగుతుందన్నారు. ఈ డ్రగ్ మహమ్మారి మత్తులో అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, వారిని నమ్మిన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. కావున యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి బారిన పడవద్దని సూచించారు. మీ పరిసర ప్రాంతాల్లో ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే జిల్లా పోలీసులకు ఎస్-న్యాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి, డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో మీ వంతు పాత్ర ఉండాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో పటాన్ చెర్వు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, జిన్నారం ఇన్స్పెక్టర్ నయీముద్దీన్, గుమ్మడిదల ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# కలెక్టరేట్లో ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు

సంగారెడ్డి , మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బ్రిటిష్ వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయ స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లోఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిధి గా హాజరై ఒడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ,ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం కల్పించాలనే ఆశయంతో పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న అని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఒడ్డె ఓబన్న పాత్ర అత్యంత ప్రభావవంతమైందని గుర్తుచేశారు. నిరంకుశ బ్రిటిష్ పాలనను ఎదిరించి తన ప్రజల హక్కుల కోసం ఆత్మవిశ్వాసంతో పోరాడిన ఓబన్న వంటి నాయకుల జీవితం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప ప్రేరణ అని ఆమె అన్నారు. తన సామాజిక వర్గాన్ని గుర్తించి, వారికి గౌరవం తీసుకురావడానికి ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన జీవితం నుంచి అందరూ స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు . బలహీనవర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులకు ఒడ్డె ఓబన్న వంటి త్యాగధనుల త్యాగాలను తెలుసుకొని, దేశసేవకు అంకితమవ్వాలని పేర్కొన్నారు .బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,సహాయ బి సి సంక్షేమాధికారి కె . భాగ్యలక్ష్మి , జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు వరికుప్పల లింగయ్య , సంఘం నాయకులు పల్లపుఅంజయ్య , వి ఏం ఎల్ చక్రవర్తి ,శ్రీనివాస్ , జైరాం ,ఆంజనేయులు ,వివిధ సంఘాలనాయకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రేణుకా మాత ఆలయంలో చోరీ

కొల్చారం మేజర్ న్యూస్ : మండల కేంద్రం కొల్చారం లోని శ్రీ రేణుకా మాత ఆలయంలో దొంగలు పడి బంగారు నగలు, నగదు ను దోచుకెళ్లిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేనుకుంది. ఆలయం మండపంలోకి ప్రవేశించి దొంగ ఎస్ఎస్ డోర్ ను పగలకొట్టి గుడి ప్రధాన ద్వారం ను ధ్వంసం చేసి హుండీలోని నగదును అమ్మవారి రెండు ముక్కుపుడకలను దోచుకెళ్లారు. ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఎస్ డోర్, తలుపు ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి లోనికి వెళ్లిన దొంగలు మండపంలోని హుండీని ఆలయానికి కొద్ది దూరం వరకు తీసుకెళ్లారు. తాళం పగులగొట్టి అందులోని నగదు దోచుకెళ్లారు. కొల్చారం గౌడ సంఘం సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మమ్మద్ గౌస్ తెలిపారు. క్లూస్ టీం సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. ఆలయంలోని అన్ని సీసీ కెమెరాల లైవ్ ఫుటేజీని పరిశీలించగా ఆలయ మండపంలోని సీసీ కెమెరాల్లో దొంగతనం జరిగిన తీరు రికార్డు అయింది. ఒక వ్యక్తి తలుపు పగలగొట్టి హుండీ తీసుకెళ్తున్న దృశ్యం సీసీ కెమెరాలో స్పష్టంగా నమోదయింది.త్వరలో నే దొంగలను పట్టుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.



# మాదిగ ఉప కూలాల జేఏసి ఎన్నిక




మార్కుక్ మేజర్ న్యూస్ : మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ జగదేపూర్ మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయడంలో భాగంగా జగదేవపూర్ మండలంలోని 18 గ్రామాలలో ఉన్న మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వార్డ్ సభ్యులు, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ సంఘాల నాయకులు పాల్గొని ప్రతి గ్రామం నుండి ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతులు జాతరను విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో మండల జేఏసీ అధ్యక్షునిగా మాసపాక యాదగిరి, ఉపాధ్యక్షులు పోసానిపల్లి రాజు, కర్రే యాదగిరి ,జంగాని ఐలయ్య, మరాటి కృష్ణమూర్తి, కొలిపాక రాములు, దుబ్బాక కుమార్, మచ్చ గణేష్, కురాడపు బాబు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం వెంకటేశం ,అధికార ప్రతినిధిగా జంగని బాలకృష్ణ ,సహాయ కార్యదర్శులుగా పోసంపల్లి రమేష్, గుండ్రు ఉప్పలయ్య, పైసా స్వామి, మాసపాక కనకయ్య, అబ్బి నరసింహులు, యాదగిరి, కర్రే పద్మారావు, ముక్కెర ఇస్తారి, మొక్కెర అశోక్, గడ్డమీది మల్లేష్, మన్నే హేమంత్ కుమార్, లింగాల కరుణాకర్, సురేష్ లతో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# గ్రామస్తులకు ఉచితంగా ఆధార్ కార్డు సేవలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామస్తుల కోసం స్థానిక మాజీ సర్పంచ్ ఆకుల మమత నవీన్ ఆధ్వర్యంలో సిటిజన్ ఆన్లైన్ సర్వీసెస్ సేవలను అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచితంగా మీసేవ నిర్వాహకులతో ఆధార్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆకుల నవీన్ మాట్లాడుతూ... గ్రామస్తులు సిటిజన్ ఆన్లైన్ సేవలను దాదాపు 120 మంది సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్కాలర్ స్కూల్లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ పుష్ప నగేష్





రామచంద్రపురం మేజర్ న్యూస్: రామచంద్రపురం డివిజన్ మయూరి నగర్ కాలనీ లో ఉన్న స్కాలర్స్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన రంగోలి(ముగ్గుల) పోటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉత్తమ ముగ్గులు బహమతులు,పూలమొక్కలు అందచేసిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ప్రిన్సిపాల్ జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావసభ

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : హైదరాబాద్ లోని ఠాగూర్ ఆడిటోరియం ఉస్మానియా యూనివర్సిటీ లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా నుండి సంగారెడ్డి ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు సుక్కల నాగరాజు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా కుల వ్యవస్థ కొన్ని సామాజిక సమూహాలకు సంపదకు జ్ఞానానికి అధికారానికి సాంస్కృతిక వికాసానికి దూరం చేసింది అన్నారు. కాలం గడిచే కొద్ది వేల కులాలుగా విస్తరించింది. ఫలితంగా దేశంలో ఏ రెండు కులాలు కలిసి ఒకటిగా జీవించే వాతావరణం లేదన్నారు. కాలం మారే కొద్ది ప్రపంచం ఇచ్చిన సంస్కారంతో ఆధునిక కాలంలో అంటరానితనాన్ని నిర్మూలించడం కోసం సంఘ సంస్కర్తలు బుద్ధి జీవులు బయలుదేరి రావాలన్నారు. రాజ్యాంగం అమలై ఈ 75 ఏళ్ల కాలంలో ప్రభుత్వాలకు ముందు చూపు లేకపోవడం వలన ఎస్సీ రిజర్వేషన్ ఫలాల పంపిణీలో అసమానతలు ఏర్పడ్డాయి అన్నారు. దేశంలో ఉన్న ఎస్సీలలో కొన్ని కులాలే ప్రతి రాష్ట్రంలో రిజర్వేషన్ ఫలాలను సింహభాగం పొందుతూ



వస్తున్నాయి అన్నారు. ఈ రిజర్వేషన్ అట్టడుగున ఉన్న కులాలకు చేరినప్పుడే సామాజిక న్యాయభావన సంపూర్ణమౌతుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణములు జరిగినప్పుడే అంబేద్కర్ ఆశించిన కల నెరవేరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని చెప్పడానికి మేధావుల జోక్యం ఎంతైనా అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు చేస్తానని చెప్పిన ప్రకటనకు కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు,ప్రొఫెసర్లు, డాక్టర్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, జర్నలిస్టులు, అధికారులు, పరిశోధకులు కళామండాలి మరియు రెండ్లపల్లి తుల్జయ్య, కిష్టపురం రాజు, బుర్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద 162వ జయంతి యువజన దినోత్సవ ఆహ్వానం

కొల్చారం న్యూస్: స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద తేది 12-01-2025 ఆదివారం రోజున ఉదయం 10:00 గంటలకు స్వామి వివేకానంద 162 జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి గ్రామ పెద్దలు, అధికారులు, అనధికారులు,పాత్రికేయ మిత్రులు మరియు గ్రామ యువజన కొల్చారం గ్రామ ప్రజలు వివిధ సంఘాలు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా సంఘమిత్ర యువజన సంఘ సభ్యులు తెలియజేశారు.

# ఈత సరదా ఐదుగురి యువకుల ప్రాణం తీసింది

సిద్దిపేట మేజర్ న్యూస్....పండుగ వేళ సిద్దిపేట జిల్లా లో ఈరోజు మధ్యాహ్నం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని మర్కుర్ మండలం కొండపోచమ్మసాగర్ డ్యాంలో పడి ఐదుగురు యువకులు మృతి చెందారు. హైదరాబాద్కు చెందిన ఏడుగురు యువకులు డ్యాంలో ఈతకు వెళ్లారు. ప్రమాదవశాత్తు వీరిలో ఐదుగురు నీటిలో మునిగి చనిపోయారు.

ఇద్దరు యువకులు ప్రాణాలతో బయట పడ్డారు. మృతులను ధనుష్(20), లక్కీ (17), దినేష్(17), తాయిలు(20), జతిన్(17) గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాలను వెలికి తీశారు. నీటి లోతును అంచనా వేయలేక పోవడంతో వారంతా మునిగి చనిపోయినట్లు భావిస్తున్నారు.

మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. ప్రమాదం లో మృగాంక్ (17), ఎండీ ఇబ్రహీం (17) మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఐదుగురి మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరంతా ముషీరాబాద్, కవాడిగూడ, ఖైరతాబాద్, రాంనగర్లో ఉంటున్నారు.

# కొండపోచమ్మ సాగర్ లో గల్లంతైన వారి గురించి గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్



మర్కుక్ మేజర్ న్యూస్: హైదరాబాద్ పట్టణానికి చెందిన యువకులు ఒక వాహనంలో రోడ్డు వైపు వెళ్ళుచుండగా కొండపోచమ్మ సాగర్ కట్ట కనబడినందున చూడడానికి వచ్చిన యువకులు అందులోకి దిగి గల్లంతయినట్లు సంఘటన స్థలాన్ని బట్టి తెలుస్తుంది. జిల్లాలో ఉన్న గజ ఈతగాళ్లను పిలిపించి గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుంది గాలింపు చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్న పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారు. మేడం గారి వెంట సిద్దిపేట గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, తదితరులు కలరు. గల్లంతైన వారిలో దినేశ్వర్ మృతదేహాన్ని శనివారం గజ ఈతగాళ్లు బయటకు తీసుకొని రావడం జరిగింది. గాలింపు చర్యలు జరుగుతున్నాయని తెలిపారు.

# పైతర ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ను ప్రారంభించిన

## యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం లో నీ పైతర గ్రామంలో క్రికెట్ P P L ప్రీమియర్ లీగ్ సీజన్ టు ను టాస్ వేసి ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి గ్రాండ్ పన్సర్ గా నర్సాపూర్ నియోజకవర్గ టిపిసిసి కార్యదర్శి సోమన్న గారి రవీందర్ రెడ్డి నాలుగు జట్లకు లోకల్ బాయ్స్ జట్టుకు ఎలుగారి శ్రీనివాస్ రెడ్డి గల్లీ క్రికెటర్ జట్టుకు నరసింహా రెడ్డి 11 స్టార్ జట్టుకు ఏ ఆదం సూపర్ స్టార్ జట్టుకు ఎల్లేశం టీ షర్ట్స్ పాన్సర్గా అలాగే బ్యాట్స్ స్పాన్సరాలు కుమ్మరి సత్యం మహేశ్వర్ రెడ్డి అలాగే గెలిచిన జట్లకు విన్నర్ కు 20వేల రూపాయలు రన్నర్కు పదివేల రూపాయలు ప్రైస్ మనీ తో పాటు ట్రోఫీలను బీఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి అందజేయనున్నారు.



## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

కుకునూరుపల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యం సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ఎనర్జీ ఎస్,కింద 10 లక్షల సీసీ రోడ్డుకు మంజూరు మరియు బొబ్బాయిపల్లి గ్రామంలోని పోచమ్మ గుడికి వెళ్లే దారికి సీసీ రోడ్డుకు 10 లక్షలు,అంగన్వాడి భవనం, 8 లక్షలు,మంజూరు అయినందున అభివృద్ధి పనులకు శనివారం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి,కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈనెల 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రైతుభరోసా,రైతుల పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని తెలిపారు.బొబ్బయపల్లి గ్రామంలో పలు విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్నామని నర్సారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.అధికారులతో మాట్లాడి విద్యుత్ సమస్యలు నెలలోపు పూర్తి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని మండల కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా పనిచేసి ఎన్నికల్లో విజయం సాధించాలని. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి,గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్



రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డమైన రవీందర్,మాజీ సర్పంచులు నవీన్ కుమార్, ఐలంశివ,మిట్టపల్లి బుషి,మాజీ ఎంపీటీసీలు ఇండ్ల కనకయ్య ముదిరాజ్,తూ మహేందర్,ఫ్యాక్స్ డైరెక్టర్ నరసింహ చారి,కోప్పునూరి వీరేశం,శివలింగ్ సత్యం గౌడ్, బీసీ జిల్లా అధ్యక్షుడు కందూర్ ఐలయ్య,శ్రీకాంత్ రెడ్డి కిష్టారెడ్డి, ముద్దపురం యాదగిరి,కోల ఉపేందర్, రవి కన్నామైన మహేష్, కొంతం కరుణాకర్,రాగం వెంకటేష్,లకుడారం మాలేషం గడ్డం నరేష్,ఎండి ఆబిద్,రాము,తూ నవీన్, మహేందర్,శివలింగ్, శ్రీనివాస్ నాగులపల్లి రఘుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీలో ఆదర్శ రాణింపు

### -విద్యార్థులను అభినందించిన బోధన సిబ్బంది



బెజ్జంకి,సూర్యన్యూస్:వరంగల్ జిల్లా మహబూబాబాద్ కేసనముద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 కబడ్డీలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పీడీ కనుకారెడ్డి శనివారం తెలిపారు.విద్యార్థులు ఎల్,రేణుకా,ఎస్.కృష్ణవేణి,
కే.శరణ్య,ఎల్.గణేశ్,ఎల్.సాయిచరణ్,టీ.రాంచరణ్,ఏ.రుత్వీక్ అండర్17కబడ్డీలో పాల్గొని రాణించారని పీడీ తెలిపారు.విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించినట్లు పీడీ తెలిపారు.

## ఓంశాంతి బ్లెస్సింగ్ ఫుల్ లైఫ్ కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్టంలోని బీదర్ జిల్లా,రాంపూర్ కాలనీలో బ్రహ్మకుమారిస్ (ఓంశాంతి) సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లెస్సింగ్ ఫుల్ లైఫ్ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఇంటర్ నేషనల్ మోటివేషన్ స్పీకర్ అండ్ గైడ్ అండ్ మెంటేనర్ శివాణి అక్కయ్య బీదర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో బ్రహ్మ కుమారీస్ వారు నిర్వహించిన మోటివేషన్ లైఫ్ ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ నేటి కాలంలో మానసిక ప్రశాంతత కొరకు ఓంశాంతి లాంటి సెంటర్లు ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ప్రజలకు ప్రశాంతతను కలిగిస్తున్నటువంటి సెంట్రర్లను కొనసాగిస్తున్నటువంటి బ్రహ్మకుమారిస్ అక్కయ్యలకు, అన్నయ్యలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, తనను ఈ మహెూత్తరమైనటువంటి కార్యక్రమానికి ఆహ్వానించినందుకుగాను




బీదర్ బ్రహ్మకుమారి సెంటర్ వారికి పులిమామిడి రాజు ప్రతేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్ర్యక్రమంలో సంగారెడ్డి మరియు సదాశివపేటకు సంబందించిన బ్రహ్మ కుమారిస్ వారు పాల్గొనడం జరిగింది.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : మండలంలోని జాల పల్లి గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ శనివారం గ్రామస్తులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి క్యాలెండర్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులతో కలిసి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించి ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 2025 నూతన సంవత్సరంలో గ్రామస్తులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సహకరిస్తానని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం నాడు అమీన్పూర్ మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ మహానగరానికి దగ్గరగా ఉన్నటువంటి అమీన్పూర్ మున్సిపాలిటీ రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం పనిచేస్తామని ఆయన అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ.... పటాన్చెరు ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రధానంగా సీసీ రోడ్డు, యూజీడిలు, పార్కులు, తదితర అభివృద్ధి పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. అంగన్వాడీల పునరుద్ధరణకు కోకోకోలా సంస్థ సహకారం అందించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ నూతన క్యాలెండరును ఆవిష్కరించిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలో శనివారం నాడు ప్రజాదర్బార్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండరును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన స్వహస్తాలతో ఆవిష్కరణ చేసి తన మిత్రులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు మాట్లాడుతూ ప్రజాదర్బార్ వార్త పత్రిక గత ముప్పై సంవత్సరాలుగా నిరంతరం ప్రజల సమస్యలతో పాటు,సామాజిక దృక్పతంతో పనిచేస్తుందని వారు కొనియాడారు. వార్త పత్రిక, మీడియా రంగంలో ప్రజాదర్బార్ చాలా ప్రఖ్యాతిగాంచిందని, జిల్లాలో మరియు రాష్ట్ర నలుమూలల జరిగే ప్రతి ఒక్క సమస్యను వార్త రూపకంగా మలిచి, పాత్రికేయులు సేకరించిన వార్తలను ప్రజలకు అందిస్తున్నారని అందుకు ప్రజాదర్బార్ రిపోర్టర్ లను వారి అందిస్తున్న సమాజ సేవలని అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాదర్బార్ రిపోర్టర్ తమ్మన్నగారి శ్రీశైలం, బగిలి ప్రతాప్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,గందె మల్లేశం,సూకూరి కార్తిక్,నాగరాజు,కొంగరి నర్సింలు,తాలెల్మ రాము,సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్తులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### - ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్
### - ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : వడ్డెర కులస్తులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ అన్నారు. శనివారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి మెదక్ జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ వరికుప్పల లింగయ్య ఆధ్వర్యంలో వడ్డెరబస్తీలో ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ హాజరై విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వడ్డెర జాతికి గర్వకారణమైన వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. దాదాపు 6000 మందితో రవీంద్ర భారతిలో భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నమని తెలిపారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ పెద్దలు అందరూ హాజరవుతున్నారని అన్నారు. రామచంద్రాపురంలో వడ్డెర కుల సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు వరికుప్పల లింగయ్య ఆధ్వర్యంలో భారీ విగ్రహావిష్కరణ చేయడం చాలా ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి సంవత్సరం కూడా ఇదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి మెదక్ జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ వరికుప్పల లింగయ్య, నాయకులు శ్రీ రాములు, సాయికుమార్, బొంత నరసింహ, అంజయ్య, ముత్యాలు, ఎట్టయ్య, సిద్దయ్య, పెద్దులు, వడ్డెర కుల సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్ కళాశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు





సిద్దిపేట:మేజర్ న్యూస్:విద్యార్థినీ,విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకొని పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు ఇందూరు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.పి.రాజు. సిద్దిపేట జిల్లా అర్బన్ మండల పరిధిలోని ఇందూరు కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.వి.పి.రాజు పాలు పొంగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు.సంబరాల్లో భాగంగా ఆటలు,పాటలతో పాటు ఫుడ్ స్టాల్ నిర్వహించి భోగి మంటలను పెట్టారు.విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి పతంగులను ఎగరేసి సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకున్నారు.స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ ర్యాంప్ వాక్,దాండియా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.వి.పి.రాజు మాట్లాడుతూ నేటి తరం యువత పాశ్చాత్య నాగరికత మోజులో గ్రామీణ ప్రాంత పండుగుల విశిష్టతను పట్టించు కోవడం లేదని రేపటి తరానికి దిక్సూచి అయిన నేటి యువత గ్రామీణ పండుగల ప్రాశస్త్యాన్ని మరచిపోకుండా మన పండుగలను ఘనంగా నిర్వహించే అలవాటు చేసుకోవాలన్నారు.సాంకేతిక పరిజ్ఞానం ఎల్లలు దాటినా సంస్కృతీ సంప్రదాయాలను మరచి పోకుండా భావి తరాలకు గుర్తుండి పోయేలా మన పండుగలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు.ఇందూరు కళాశాలలో




ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలు జరుపుతున్నామని, అదేవిధంగా ఈ సంవత్సరం సంక్రాంతి సంబరాలు జరుపుకున్నామన్నారు.విద్యార్థినీ,విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో రావడం చాలా బాగుందన్నారు. విద్యార్థులు తమ చదువుతోపాటు ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం చాలా మంచిదన్నారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బెనర్జీ,ప్రోగ్రాం కన్వీనర్, హెచ్ ఓ డి మెకానికల్ పోచయ్య,ప్రోగ్రాం కో కన్వీనర్, సివిల్ హెచ్వోడీ శ్రీనివాస్, ఈఈఈ హెచ్.ఓ.డి.ఎల్.ఎన్.రావు, ఈసీఈ హెచ్ ఓ డి డాక్టర్.మల్లేశం, హెచ్.ఓ.డి.ఎం బి.ఏ.రహీం,సుల్తానా,హెచ్.ఎం.ఎస్ హెచ్.ఓ.డి.డాక్టర్ పాండురంగం,డిప్లమా కోఆర్డినేటర్ సుజిత్,బొడ్డు రఘు,పి ఆర్ ఓ, హిమ బిందు,భాగ్య,త్రివేణి, మానస,యాదగిరి,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ డిఎస్పి కార్యాలయంలో 10వ మందికి సెల్ ఫోన్లు అందజేత : తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ డిఎస్పి కార్యాలయం ఆవరణంలో పదిమందికి తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి బాధితులకు శనివారం సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి సి ఈ ఐ ఆర్ యాప్ లో నమోదు చేయడంతో సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా సెల్ ఫోన్లు వెతికి తీయడం జరిగిందని పేర్కొన్నారు, మండలంలోని మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న పదిమందికి విలువైన మొబైల్ జాగ్రత్తగా చూసుకోవాలని వారికి సూచిస్తూ అందజేశారు, ఈ కార్యక్రమంలో సిఐ రంగాకృష్ణ, ఎస్సై శివానందం పాల్గొన్నారు, ఈ సందర్భంగా తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో సెల్ఫోన్ పోగొట్టుకున్నారు సెల్ఫోన్లను జాగ్రత్తగా చూసుకోవాలని ముఖ్యంగా ప్రతి మంగళవారం తూప్రాన్ పట్టణంలోని సంతలో 10 ,20 ఫోన్లు పోగొట్టుకుంటున్నారు ఈ మధ్యకాలంలో దొంగలు సెల్ ఫోన్లు టార్గెట్ చేసుకుంటున్నారు కాబట్టి తమ వస్తువులను ఎవరికి వారు జాగ్రత్త పడాలని ఆయన సూచించారు,

# సెయింట్ పీటర్స్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థుల సాంప్రదాయ నృత్యాలతో వేడుకలు ప్రారంభించారు. ముచ్చటైన ముగ్గులతో, చిరునవ్వుల చిందించే వదనంతో చిన్నారులు పతంగులను చేసి పాఠశాల ఆవరణలో అలంకరించారు. ప్రతి తరగతి ముందు చక్కని రంగవల్లులతో



చూడముచ్చటైన ముగ్గులు వేసి పండుగ పట్ల వారి ఆసక్తిని తెలిపారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు భిన్నత్వంలో ఏకత్వం చాటే మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో పాఠశాల చైర్మన్ ఈదర ఆంథోనీ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అవని పబ్లిక్ పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు కరెస్పాండెంట్ రాజు రెడ్డి




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని అవని పాఠశాలలో శనివారం అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు కరస్పాండెంట్ రాజు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, పాఠశాలలో ముగ్గుల పోటీలు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రాజిరెడ్డి మాట్లాడుతూ అవని పబ్లిక్ పాఠశాలలో ముగ్గుల పోటీల్లో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పాల్గొని సంక్రాంతిని ప్రతిబించేలా వేసిన ముగ్గులను మొదటి బహుమతి పూజా రెండో బహుమతి భార్గవి కి బహుమతి బహుకరించారు, పాఠశాలలో ప్రతి పండుగ సందర్భంగా ప్రతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు, అలాగే పాఠశాలలో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు కు యోగ, చదువుతోపాటు, సంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు, తల్లిదండ్రులు ముగ్గుల పోటీలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధిక తో పాటు పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలను జయప్రదం చేశారు.

## ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సభ విజయవంతం



రామచంద్రాపురం మేజర్ న్యూస్: ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభకు బీహెచ్ఈఎల్ పరిశ్రమ నుంచి మేధావుల సంఘీభావ సభకు మాదిగ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం లో హాజరయ్యారు మందకృష్ణ మాదిగ తోపాటు ప్రొఫెసర్ కాసిం అధ్యక్షతన జరిగిన ఈ సభలు పరగోపాల్ జయప్రకాష్ నారాయణ నందిని సిద్ధారెడ్డి కోదండరాం నాగేశ్వరరావు తోపాటు పలువురు మేధావులు సభలు హాజరై సంఘీభావం తెలిపారు.

## అయోధ్య రామ మందిరం తొలి వార్షికోత్సవ ర్యాలీలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అయోధ్య రామ మందిరం తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హిందూ ధర్మ ప్రచార




సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయం నుంచి గాంధీనగర్ రామ మందిరం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో జై శ్రీరామ్ నినాదాలతో కాషాయ జెండాలు పట్టి యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.